ప్రకాశం జిల్లా తేది : *23.09.2022*

హత్య కేసుగా నమోదు కాబడిన నేర స్థలాన్ని స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.ఎస్., గారు

హత్యకు సంబంధించి పలు విషయాలపై అధికారులను ఆరా తీసి, కేసు చేధింపునకు అవసరమైన కీలక మార్గదర్శకాలు జారీ

సమగ్ర దర్యాప్తు ద్వారా అన్ని ఆధారాలు, వాస్తవాలతో నిందితులను పట్టుకొని శిక్ష పడేలా చేయటమే పోలీసుల లక్ష్యం: జిల్లా ఎస్పీ గారు

సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసుగా నమోదు కాబడిన నేర స్థలమునకు ఈ రోజు జిల్లా ఎస్పీ గారు స్వయంగా వెళ్లి ఆ ప్రాంతామును క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ గారు పోలీస్ అధికారులతో మాట్లాడి ఈ హత్యకు సంబంధించి పలు విషయాలపై ఆరా తీసి, కేసు చేధింపునకు అవసరమైన పలు సలహాలు, సూచనలు తెలియచేసినారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామమునకు చెందిన పసుపులేటి రవితేజ *(33 సం)*, నేషనల్ హైవే *16*, కనుమళ్ళ క్రాస్ రోడ్ దగ్గర తేది:*22.09.2022* న సాయంత్రం బైక్ పై వెళ్తుండగా ఒక లారీ *(AP 07 T 5549)* వెనుక నుండి ఢీకొనడంతో కిందపడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ సంఘటనను మర్డర్ కేసుగా నమోదు చేశామని, ఈ కేసును చేధించుటకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సంఘటనకు సంబంధించిన ముద్దాయిలను అరెస్ట్ చేస్తామని, ఈ హత్య కేసుపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని, అన్ని ఆధారాలు, వాస్తవాలతో నిందితులను పట్టుకొని, వారికి శిక్ష పడేలా చేయటమే పోలీసుల లక్ష్యమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

జిల్లా ఎస్పీ గారు వెంట *DSB DSP* బి.మరియాదాసు గారు, దర్శి డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, సింగరాయకొండ ఎస్సై ఫాతిమా మరియు సిబ్బంది ఉన్నారు.






PRAKASAM POLICE
PRAKASAM
POLICE